# ఆశ

ముద్దంశెట్టి

ఆశ—

ఈ రెండక్షరాల పదానికి యెంతో ప్రాముఖ్యత వుందనడంలో అతిశయోక్తి వుండదు. బుద్ధి తెలిసిన ప్రతి మానవుడిలోనూ యీ ఆశ' రకరకాల చరిత్రను సృష్టిస్తుంది. దీనిబారినుండి తప్పించుకున్నవాళ్లు, నిష్కాములైన యే మహర్షులో వుంటారు అరుదుగ.

గుర్నాథం మహర్షికాడు. అవతారపురుషుడు, అంతకంటె కాదు. అంచేతనే అతనూ ఆశకు అతీతుడు కాలేకపోయాడు.

ఆ రోజు ఆదివారం. ముప్పయ్యోతారీకు. సాధారణంగా, రెండోతారీకున జీతపురాళ్లు దొరకడం రివాజు. ఊహాలోకంలో రాబోయేనెలకు బడ్జెట్ తయారు చేసుకుంటూ కూర్చున్నాడు గుర్నాథం.

'బియ్యం నిండుకున్నాయండీ!" అంటూ, అక్కడికి వచ్చిందతని? శ్రీమతి.


పక్కనే పిడుగుపడ్డట్టుగా కంగారుపడ్డాడు గుర్నాథం. సంసారబాధ్యత, తననెత్తిన వుంది గాబట్టి, సంభాళించుకున్నాడు. పర్సుతీసి చూశాడు. అయిదురూపాయలు, మరికొంత చిల్లరా వుంది. రెండురోజులు గడిచిపోయేలా కనీసం రెండుకిలోల బియ్యం తెచ్చి పడేస్తే ప్రస్తుతానికి సమస్య తీరిపోతుందనుకున్నాడు.

బియ్యంధర తల్చుకున్నప్పుడంతా వల్లమాలిన కోపం వొళ్ళు తెలియకుండా చేస్తుంది. స్వరాష్ట్రం వదిలి, యెందుకింతదూరం వచ్చానాఅని, తనని తనే నిందించుకునే రోజులున్నాయ్. అయితేనేం . జీవనాధారంకోసం యెక్కడికైనా రావల్సిందేనని సమాధాన పడేవాడు. లేకపోతే యేమిటీ ధర! కిలో రెండున్నర రూపాయలుపెట్టి కొంటేనేగాని, మనిషి తినగలిగే బియ్యం దొరకవు. ఇంత ఖరీదైనా ప్రజలు కొంటూనే వున్నారు. తప్పదు మరి నిజమే! కాని, యెవ్వరిలోనూ చలనం రావడం లేదు. ఒకప్పుడు విప్లవ వాదులుగా వాసికెక్కిన వంగ దేశీయులు యిప్పుడీపరిస్థితిని యెలా సహిస్తూ వస్తున్నారోనన్న సందేహం కలిగిందతనికి. భారత దేశంలో యే ప్రాంతంలోనూ తిండి గింజలు యింత ధరలో అమ్మబడ్డంలేదే. ఇక్కడే ఎందుకీ దుస్థితి? కారణం యేమిటో అతని వూహకి అందలేదుగానీ ఆవేశం మాత్రం ఆకాశపుటంచుల్ని తాకుతున్నట్టుగ వచ్చింది ... అనవసరంగా ఆవేశం తెచ్చుకుంటున్నట్టు గుర్తుకు తెచ్చుకొని. నవ్వుకున్నాడు. తనొక్కడూ యీ ఆవేశంతో బుర్ర బద్దలు కొట్టుకుని ఆలోచిస్తే. ప్రయోజనం యేమిటి?...తనలో తనే ప్రశ్నించుకున్నాడు. ఏమీ లేదనిపించింది. చప్పున లేచి, సంచీ పట్టుకుని బైలుదేరాడు.

త్రోవలో నరహరి యెదురయ్యాడు. "నీ దగ్గరకే వస్తున్నా(నా గుర్నాథం" అన్నాడు.

"ఏమిటి విశేషం..." మామూలు ధోరణిలో అడిగాడు గుర్నాథం. అతని గొంతులో వుత్సాహం ధ్వనించలేదు.

నరహరి. రాజకీయ నాయకుడు వుపన్యాసం ప్రారంభించే ముందు గొంతు సవరించుకొన్నట్టుగా, గొంతు సవరించుకున్నాడు.



మరేం కాదురా వెన వ్యక్తులు కలిసి కొత్తగా ఓ స్కీము ప్రారంభించార్రా. అదేమిటీ అంటే...' అని, యింకేమో చెప్పబోతూవుంటే, గుర్నాథం రెండు చేతులూ జోడించాడు. ఆ మాటలు వినడానికి యిష్టం లేదన్నట్టుగ

'బాబ్బాబూ మరి, నాకు స్కీముల విషయం చెప్పకురా నాలాంటి తెలివితక్కువవాడూ, కష్టపడ్డానికి యిష్టపడనివాడూ తప్పించి, ప్రతిఒక్కడూ యేదో ఒక స్కీము ప్రారంభించాడు. సైకిలుస్కీము, కుట్టుమిషను స్కీము, చేతి వాచీ, అలారంటైమ్ పీస్ ఫేనూ, ఒకటేమిటి యిలాలిస్టు చెప్పుకుపోవాలంటే సమయమూ చాలదు... అనవసరం కూడాను. ప్రతి ఒక్క వస్తువుకీ ఓ స్కీముంది. వాళ్ళులాభాలు గుంజుకోవడం కోసం పెడుతూ వుంటే, మనం ఒక్కసారి డబ్బుయిచ్చుకొనవసరం లేదన్న తృప్తికొద్దీ, మెంబర్లమవు తున్నాం. క్రమస్యాయిని యెక్కువై Instal ments కట్టలేక కాళ్ళు పీకుతూవుంటే, అప్పుడు పశ్చాత్తాపపడుతున్న చాలా మంది వ్యక్తుల్ని చూశాను. నా మట్టుకు నేనూ అలాగే పశ్చాత్తాపపడు తున్నానంటే నమ్ము అందుకే, స్కీముల మాటవింటే, రోతగావుంది ... నావల్ల కాదురా బాబూ " ఓ చిన్న వుపన్యాసమిచ్చాడు. గుర్నాథం.

నరహరి నిరుత్సాహపడలేదు. ఓ చిన్న మందహాసం చేశాడు. గుర్నాథం చెప్పిందాంట్లో, యే ఒక్కటీ అసత్యం కాదనుకున్నాడు. అయితే,

